రేఖా సంఖ్య163/2016/పా.స/ తేది.20-9-2016

సబ్ కలెక్టర్ వారి కార్యాలయం,
పాడేరు

**విశాఖపట్నం జిల్లా పాడేరు రెవిన్యూ డివిజన్ పరిధిలో ఖాళీగావున్న చౌకధరల దుఖాణ డీలర్ల నియామకము కొరకు**

**ప్రకటన**

(జి.ఓ.యం.ఎస్.నెం.4, తేది 19-2-2011, జి.ఓ.యం.ఎస్.నెం.12, తేది 6-3-2012 మరియు జి.ఓ.యం.ఎస్.నెం.10, తేది 28-5-2014 వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌరసరఫరాలు (సి.ఎస్-1) డిపార్ట్ మెంట్ ప్రకారం)

***

విశాఖపట్నం జిల్లా పాడేరు రెవిన్యూ డివిజన్ పరిధిలో ఈక్రింద తెలిపిన గ్రామములలో మరియు పంచాయితీలలో ఖాళీగావున్న చౌకధరల దుఖాణములకు డీలర్ల నియామకము కొరకు అర్హులైన నిరుద్యోగ అభ్యర్దులనుండి ఈప్రకటన తేది నుండి 15 (పదిహేను) దినములలోపు ధరఖాస్తూలు కోరబడుతున్నవి.

| క్రమ సంఖ్య | మండలం పేరు | గ్రామం/దుఖాణము పేరు | ఖాళీగా వున్నా చౌకధరల దుఖాణము నెంబర్ | గ్రామ పంచాయతి పేరు | కేటాయించిన రిజర్వేషన్ |
|---|---|---|---|---|---|
| 1 | అనంతగిరి | బీసిపురం | 0306137 | ఎగువజనభ | ఎస్.టి .జనరల్ |
| 2 | | బొర్రా | 0306125 | బొర్రా | ఎస్.టి .జనరల్ |
| 3 | | ధముకు | 0306123 | కొండభ | ఎస్.టి .జనరల్ |
| 4 | | కివేర్ల | 0306135 | కివేర్ల | ఎస్.టి . స్త్రీ |
| 5 | | వై ఆర్.యస్.పూరం | 0306132 | ఎన్.ఆర్.పూరం | ఎస్.టి . స్త్రీ |
| 6 | అరకు వేలీ | పెదలబుడు | 0305192 | పెదలబుడు | ఎస్.టి .జనరల్ |
| 7 | | మలశింగారం | 0305191 | చిన్నలబుడు | ఎస్. టి .జనరల్ |
| 8 | చింతపల్లి | లోతిగెడ్డ గ్రామం | 0312013 | లోతిగెడ్డ | ఎస్.టి . స్త్రీ |
| 9 | డుంబ్రిగుడ | కితలంగి | 0304184 | కితలంగి | ఎస్.టి .జనరల్ |
| 10 | గూడెం కొత్తవీధి | బుసికొండ | 0313054 | దుప్పులవాడ | ఎస్.టి . స్త్రీ |
| 11 | | రాంపుల | 0313030 | పెదవలస | ఎస్.టి . స్త్రీ |
| 12 | | రింతాడ | 0313051 | రింతాడ | ఎస్.టి .జనరల్ |
| 13 | | జేర్రాల | 0313032 | జేర్రాల | ఎస్.టి . స్త్రీ |
| 14 | | కుంకుంపూడి | 0313035 | జి.కే.వీధి | ఎస్.టి .జనరల్ |
| 15 | జిమాడుగుల. | భందవీది | 0311087 | కే.కొడపల్లి | ఎస్.టి . స్త్రీ |
| 16 | | నూర్మతి | 0311082 | నూర్మతి | ఎస్.టి . స్త్రీ |
| 17 | హుకుంపేట | జి బొడ్డపుట్టు. | 0303166 | గత్తుం | ఎస్.టి . స్త్రీ |
| 18 | | ములియపుట్టు | 0303169 | ములియపుట్టు | ఎస్.టి . స్త్రీ |
| 19 | | సరసపాడు | 0303183 | దుర్గం | ఎస్.టి .జనరల్ |
| 20 | కొయ్యూరు | బాలరేవుల | 0314075 | బూదరాళ్ళ | ఎస్.టి . స్త్రీ |
| 21 | | చింతలపూడి | 0314063 | చింతలపూడి | ఎస్.టి . స్త్రీ |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 22 | | కకరపాడు | 0314065 | చీడిపాలెం | ఎస్.టి . స్త్రీ |
| 23 | | రేవళ్ళు | 0314071 | కొమ్మిక | ఎస్.టి . స్త్రీ |
| 24 | పాడేరు | గుంజిగెడ్డ | 0310158 | వంట్లమామిడి | ఎస్.టి . స్త్రీ |
| 25 | | లింగపుట్టు | 0310192 | గొండెలి | ఎస్.టి . స్త్రీ |
| 26 | | కొనం | 0310143 | అయినాడ | ఎస్.టి . స్త్రీ |
| 27 | పెదబయలు | గొమంగి | 0302092 | గొమంగి | ఎస్.టి . స్త్రీ |

కనీస విద్యార్హతలు : ధరఖాస్తుదారుడు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండవలెను.

వయోపరిమితి : ధరఖాస్తుదారునకు దరఖాస్తు చేసిన నాటికి 18 సంవత్సరములు పూర్తిచేసి 40 సంవత్సరములు మించి ఉండరాదు.

నివాస ప్రతిపత్తి : గ్రామీణ ప్రాంత చౌకధరల దుఖానములకు దరఖాస్తు చేయు అభ్యర్ధులు ప్రకటించిన చౌకదుఖాణము ప్రాంతం యొక్క గ్రామపంచాయతి పరిధి నివాసి అయి ఉండవలెను.

అనర్హతలు : ఈ క్రింద తెలిపిన అభ్యర్ధులు అనర్హులుగా పరిగనించెదరు.

1) ప్రజలచే ఎన్నికైన / నామినేట్ చేయబడిన ప్రజాప్రతినిధులు ;
2) చెడు ప్రవర్తన కలిగి క్రిమినల్ కేసులు వున్నవారు గాని, నిత్యావసర వస్తువుల చట్టం, 1955 క్రింద గాని, తూనికలు కొలతలు చట్టం క్రింద గాని , మార్కెటింగ్ చట్టం క్రింద గాని , లేబర్ చట్టం క్రింద గాని లేక మరి ఏ ఇతర చట్టములక్రింద శిక్షలు అనుభవించినవారు గాని లేక అభియోగములు మోపబడి ఇంకను శిక్షలు ఖరారు కానివారు ;
3) ప్రస్తుతం ఏదేని పాఠశాలా/కళాశాలల్లో రెగ్యులర్ విద్యార్ధులుగా చదువుతున్నవారు ;
4) ప్రస్తుతం ఏదేని ప్రభుత్వ /ప్రైవేటు రంగాల్లో పనిచేయుచున్న ఉద్యోగులు ;
5) ప్రభుత్వం పధకముల ద్వారా లబ్ది పొందినవారు అనగా గ్రామోద్యోగ పథకం, ఖాది మరియు గ్రామ పరిశ్రమల బోర్డు మొదలగునవి ;
6) ప్రజాపంపిణి వ్యవస్థ అమలు / నల్లబజారు నియంత్రణ చేయు శాఖలు అనగా పౌరసరఫరాలు, రెవిన్యూ, నిఘా మరియు అమలు శాఖ, పోలీసు, తూనికలు కొలతలు, న్యాయ శాఖ, కేంద్ర ప్రభుత్వ వారి నాణ్యత నియంత్రణ విభాగం మొదలగు శాఖలలో పనిచేయుచున్న ఉద్యోగుల దగ్గరి బంధువులు మరియు పౌరసరఫరాలశాఖ నుండి లబ్ది పొందుతున్న శాఖలలో అనగా పాథశాల విద్య, సాంఘిక సంక్షేమ శాఖ, వెనుకబడిన తరగుతుల సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ, మహిళాభివృది, శిశు సంక్షేమ శాఖ, రెసిడెన్షియల్ స్కూల్స్, ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలు, నేషనల్ కేడేట్ కార్ప్స్ (NCC) మొదలగు శాఖలు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ లో పనిచేయుచున్న ఉద్యోగుల దగ్గరి బంధువులు.

పైన తెలిపిన నిబంధనలు మేరకు అర్హత కలిగిన దరఖాస్తుదారులకు ముఖ్య సూచనలు :

1) అభ్యర్ధులు తమ ధరఖాస్తులను మీ సేవ కేంద్రములలో లో మాత్రమే సమర్పించవలెను. అభ్యర్ధులు ధరఖాస్తు రుసుముక్రింద రూ. 150/- (నూట యాభై రూపాయులు మాత్రమే) మీ సేవా కేంద్రమములలో చెల్లించి తగు రసీదు పొందవలెను. దరఖాస్తు రుసుము ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.
2) ప్రభుత్వంవారి నిబంధనలమేరకు అర్హత కలిగిన అభ్యర్ధులను మాత్రమే వ్రాతపరీక్షకు అనుమతించబడును. ఈ విషయములో నియామకపు అధికారిదే తుది నిర్ణయం.

3) <u>ధరఖాస్తుతో పాటుగా ఈ క్రింది పత్రములను జత చేయవలసి ఉన్నది :</u>

i) విద్యార్హత ధ్రువ పత్రం (ఎస్.ఎస్.సి.)

ii) వయస్సు తెలేయజేయు ధృవపత్రం (ఎస్.ఎస్.సి.)

iii) చివరగా చదివిన పాఠశాల /కళాశాల బదిలీ సర్టిఫికేట్

iv) కులము తెలిజేయు ధృవపత్రం (మీ సేవ కేంద్రం ద్వారా జారీ చేయబడినది)

v) నివాస దృవపత్రం (మీ సీవ కేంద్రం ద్వారా జారీ చేయబడినది)

vi) వికలాంగుల కేటగిరి క్రింద దరఖాస్తు చేయువారు కనీసం 40 శాతం పైబడి అంగవైకల్యం కలిగిఉండి “సదరం” వారు జారీ చేసిన అంగవైకల్యం దృవపత్రం జతచేయవలెను.

4) నిబంధనలు మేరకు అర్హత పొందిన దరఖాస్తుదారులు వ్రాత పరీక్ష మరియు మౌఖిక పరీక్షలకు నియామకపు అధికారి సూచించిన ప్రదేశం మరియు తేదీలలో హాజరు కావలసివున్నది. అభ్యర్ధుల ఎంపిక పై రెండు పరీక్షలలో వారు కనబరచిన ప్రతిభ ఆధారముగా నిర్ణయించబడును.

5) పై ప్రకటన యందు ప్రకటించిన చౌకధరల దుఖాణముల డీలర్ల ఎంపికను నిలిపివేయుటకు లేదా రద్దు పరచుటకు లేదా శాశ్వత ఎంపికకు బదులు తాత్కాలిక ఎంపిక చేయుటకు పాడేరు సబ్ కలెక్టర్ నియామకపు అధికారికి పూర్తి అధికారం కలదు.

6) <u>**ముఖ్యమైన తేదీలు :**</u>

1)దరఖాస్తు తేది: 20-09-2016 నుండి 04-10-2016 సాయంత్రము 5 గంటలకు వరకు.

2)వ్రాత పరీక్ష తేది: 06-10-2016.

3)వ్రాత పరీక్ష కేంద్రము, ప్రభుత్వ డిగ్రీ కాలేజి, పాడేరు.

సం/- శివ శంకర్ లోతేటి
సబ్ కలెక్టర్,
మరియ నియామకపు అధికారి

<u>ఈ క్రింది అధికారుల కార్యాలయములలో నోటీసు బోర్డు లలో ప్రచురణ నిమిత్తం పంపడమైనది :</u>

జిల్లా కలెక్టర్, విశాఖపట్నం

సంబధిత తహసీల్దార్లు/సహాయ సరఫరా అధికార్లు

సంబంధిత గ్రామపంచాయితీల నోటీసు బోర్డు నందు

ప్రకటించిన రేషన్ షాపు నోటీసు బోర్డు నందు

<u>ఈ ప్రకటన నకలు క్రింది వారికి పంపడమైనది :</u>

శ్రీ జిల్లా జాయింట్ కలెక్టర్, విశాఖపట్నం వారికి

సంబంధిత గౌరవ పార్లమెంట్ సభ్యులకు

సంబంధిత గౌరవ శాసనసభ్యులకు

సంబంధిత గ్రామపంచాయతి సర్పంచ్ లకు

సంబధిత ఆహార సలహా సంఘు సభ్యులకు

నకలు జిల్లా పౌర సంబంధాల అధికారి, విశాఖపట్నం వారికి అన్ని ప్రముఖ దినపత్రికల

లో ప్రచురణ నిమిత్తం.